




# ప్రజాజ్యోతి

## ఖమ్మం

శనివారం 30-3-2024 పేజీలు : 6


## ఖమ్మంలో బీజేపీ

# సైలెంట్ వేవ్

- బిజెపి నేత సుధాకర్ రెడ్డి
- ఖమ్మం విజేత తాండ్ర వినోద్ రావు
- బిజెపి నేత పొంగులేటి సుధాకర్ రెడ్డి

**ఖమ్మం ప్రతినిధి మార్చి 29 ప్రజాజ్యోతి**

ఖమ్మం లో మరియు కేంద్రం లో మరోసారి మోడీ ఆధ్వర్యంలో బిజెపి ప్రభుత్వం రావడం ఖాయమని తమిళనాడు కర్ణాటక సహా ఇన్చార్జి పొంగులేటి సుధాకర్ రెడ్డి, ఖమ్మం పార్లమెంటు అభ్యర్థి తాండ్ర వినోద రావు అన్నారు. శుక్రవారం ఖమ్మం బీజేపీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం ప్రజలకు ఎంతమంచి చేయాలన్నా, ఆ మంచిని ప్రజల వరకు తీసుకుని వెళ్ళాలి అంటే మీడియా సహకారం చాలా అవసరం అన్నారు. బిజెపి అభ్యర్థి తాండ్ర వినోద రావు మాట్లాడుతూ. ..ఖమ్మంలో నిన్నటి నుండి ప్రచారం ప్రారంభించాంఅని, ఎక్కడికి వెళ్ళినా ప్రజల నుండి మంచి ఆదరణ లభిస్తుందని అన్నారు. ఈ ఎన్నికల్లో బీజేపీ కి సుమారు 420 పై గా సీట్లు ఖాయమన్నారు. అందులో ఖమ్మం సీటు కూడా ఉంటుందన్నారు.జిల్లాలో పెద్ద ఎత్తున చేరికలు జరుగుతున్నాయన్నారు,

8

## లోక్‌సభ ఎన్నికల కౌంటింగ్ కేంద్రాల

# ఏర్పాటు త్వరగా చేయాలి

### జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్



**ఖమ్మం ప్రతినిధి మార్చి 29 ప్రజాజ్యోతి**

రానున్న లోకసభ ఎన్నికల కౌంటింగ్ కేంద్ర ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. శుక్రవారం కలెక్టర్ ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలను పోలీస్ కమీషనర్ సునీల్ దత్ తో కలిసి సందర్శించి, రాబోయే పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్, స్ట్రాంగ్ రూంలు, రిషిప్షన్ కేంద్ర ఏర్పాట్లపై క్షేత్ర పరిశీలనలు చేశారు. ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని 7 సెగ్మెంట్ల వారిగా స్ట్రాంగ్ రూం, కౌంటింగ్ రూం ల ఏర్పాట్లకు అధికారులకు సూచనలు చేశారు. క్రొత్తగా నియమిస్తున్న రెండో అంతస్తులో స్ట్రాంగ్ రూం, కౌంటింగ్ రూం లు అనువుగా చూసుకోవాలన్నారు. స్ట్రాంగ్ రూంలకు కిటికీలు ఉండకుండా జాగ్రత్తలు చేపట్టాలన్నారు. భద్రతా, పార్కింగ్ ఏర్పాట్లపై అధికారులకు సూచనలు చేశారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు, ఎన్నికల నిర్వహణ సజావుగా జరిగేలా అన్ని చర్యలు చేపట్టాలన్నారు. ఎండాకాలం దృష్ట్యా విద్యుత్ ఇబ్బందులు లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో వాడిన ఫెన్సింగ్ ను తిరిగి ఉపయోగించాలన్నారు. 7 అసెంబ్లీ సెగ్మెంట్లు, పోస్టల్ బ్యాలెట్ లకు గదులు సిద్ధం చేయాలన్నారు. 25 అగ్నిమాపక పరికరాలు ఇప్పటికి ఇక్కడే ఉన్నట్లు, అదనంగా కావాల్సిన వాటిఏర్పాటు, స్ట్రాంగ్ రూమ్ లకు అలారం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎంపిడివో లను తమ తమ మండల పరిధిలో ఎన్నికల సంబంధ అన్ని ఏర్పాట్లపై బాధ్యత పెట్టాలన్నారు. కేంద్రీకృత రిషిప్షన్ కేంద్రం ఏర్పాట్లను పరిశీలించారు. ప్రవేశం, నిష్క్రమణ మార్గాలను పరిశీలించారు. పెద్ద సమూహాన్ని హ్యాండిల్ చేసే టాస్క్ జాగ్రత్తగా చేపట్టాలన్నారు. ఇవిఎం ల రవాణా పట్ల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రిషిప్షన్ కేంద్రం లో రెయిన్ ప్రూఫ్ టెంట్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఒకే భవనంలో 7 సెగ్మెంట్లకు సంబంధించి కౌంటింగ్ జరగనున్నందున, ఏ సెగ్మెంట్ కు సంబంధించిన ఇవిఎం లు ఆ సెగ్మెంట్ కు వెళ్లేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇవిఎం తరలింపు సిబ్బందికి సెగ్మెంట్ ల వారిగా కలర్ కోడ్ తో టీ షర్టులు ఇవ్వాలని, సెగ్మెంట్ల పేరు వాటిపై ప్రింట్ చేయించాలని అన్నారు. సెగ్మెంట్లకు సంబంధించి, నామ సూచికలు, బ్యానర్లు, స్టిక్కర్లు, రూట్ మ్యాప్ లు తదితర అన్నిటిపై ఆయా సెగ్మెంట్ కి కేటాయించిన రంగునే వాడేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఏ సెగ్మెంట్ కి వెళ్లే వారిని ఆ సెగ్మెంట్ కి వెళ్లేలా ప్రవేశం దగ్గర బాధ్యత గల అధికారిని ఉంచి, మార్గదర్శనం చేసేలా చూడాలన్నారు. శిక్షణా కార్యక్రమాలు పకడ్బందీగా చేపట్టాలన్నారు. శిక్షణ కు సంబంధించి పిపిటి ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, శిక్షణా సహాయ కలెక్టర్లు మయాంక్ సింగ్, యువరాజ్, శిక్షణ ఐపీఎస్ పి. మౌనిక, ఆర్ అండ్ బి ఎస్ఇ శ్యామ్ ప్రసాద్, ట్రాన్స్కో ఎస్ఇ సురేందర్, ఎస్డీసి ఎం. రాజేశ్వరి, ఎడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ శ్రీలత, రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సిహెచ్. స్వామి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.




8

# ఖమ్మం కేంద్రంగా ఆసుపత్రుల నయాదంగా

- విచ్చల విడిగా ఆస్పత్రుల నిర్వహణ - పుట్టగొడుగుల్లా ఫెర్టిలిటీ సెంటర్లు
- ఒక చరిత్ర కలిగి న ఐఎంఏ కు మచ్చ తెచ్చేలా కొందరి చర్యలు - నకిలీ వైద్యులతో రోగులను దోచుకుంటున్న వైనం
- డీఎంహెచ్ఓ తనిఖీలో వెల్లడ్కైన నిజాలు - పలు ఆస్పత్రులు సీజ్ చేసిన డీఎంహెచ్ఓ - అక్రమాలను సహించం..డీఎంహెచ్ఓ

# వ్యవస్థను సక్రమ మార్గంలో నడిపేది పత్రికా రంగం

**- విజయ సహకారంతో గ్రామంలో యువకుల అభివృద్ధి - సన్మానంలో వక్తలు**

**- గురువుల ప్రోత్సాహంతోనే ఈ స్థాయికి - నిబద్ధతతోనే గుర్తింపు - సన్మాన గ్రహీత విజయ్ కుమార్**



**కారేపల్లి, మార్చి29, ప్రజాజ్యోతి**

ఒక చిన్న గ్రామం నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి పిఆర్ఓ స్థాయికి ఎదిగిన విజయ్ సృజనాత్మకతలో భిన్నమైన శైలిని అనుసరించేవాడని సింగరేణి ఎంపీపీ మాలో శకుంతల కిషోర్, జడ్పిటిసి వాంకుడోత్ జగన్, సింగరేణి మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు భీమవరపు శ్రీనివాసరావు, మండలంలోని పలువురు ప్రముఖులు అన్నారు. సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి లో గల వై ఎస్ ఎన్ గార్డెన్లో శుక్రవారం మండల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిఆర్ఓ దూదిపాళ్ల విజయకుమార్ కు ఆత్మీయ సన్మానాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత విజయ్ కుమార్ మాట్లాడుతూ సింగరేణి మండలంలోని ఒక చిన్న గ్రామంలోని రైతు కుటుంబానికి చెందిన వాడినని, సాధారణ ప్రభుత్వ పాఠశాల విద్యార్థిగానే తన విద్యాభ్యాసం ప్రారంభమైంది అని అన్నారు. పాఠశాలలో చదివే సమయంలో తనకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులు దామోదర్ రెడ్డి, కమల అనే ఉపాధ్యాయులు విద్యతోపాటు సమాజం పట్ల సానుకూలమైన దృక్పథాన్ని నేర్పారని, వారు నేర్పిన విధానమే నేడు ఈ స్థానంలో నిలబెట్టిందన్నారు. సరైన వసతులు లేక కష్టంగానే విద్యాభ్యాసం సాగిందన్నారు. తల్లిదండ్రులు తన విద్యాభ్యాసం కోసం ఎంతో కష్టాలను ఓర్చుకున్నారని అన్నారు. డిగ్రీ పూర్తయిన తర్వాత జర్నలిజం పరీక్ష అనాసక్తిగానే రాశానని, అనుకోని విధంగా పరీక్షలో ఉత్తీర్ణత సాధించానని ఆ రంగం వైపు ఆసక్తి లేని సమయంలో సింగరేణి గ్రామానికి చెందిన నాటి పాత్రికేయుడు, ప్రస్తుత మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు భీమవరపు శ్రీనివాసరావు, స్థానిక డాక్యుమెంట్ రైటర్ గంగరబోయిన యాదగిరిలు తనను జర్నలిజం వైపుకు మళ్లే విధంగా తనను మానసికంగా మార్చి వేశారన్నారు. వారి మాటలతో జర్నలిజం వైపు అడుగులు వేసినా సుమారు రెండు సంవత్సరాల పాటు ఇబ్బందికరంగానే పనిచేశానన్నారు. కాలక్రమేణ చేసే పనిలో పూర్తిస్థాయి నిబద్ధతగా, క్రమశిక్షణతో పనిచేయడం అలవర్చుకున్నాను అన్నారు. అటువంటి నిబద్ధత వల్లే ఒకే సంస్థలో 17 సంవత్సరాలు పనిచేసి సంస్థ మన్ననలు పొందానన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పిఆర్వోగా నియామకం ఆయన తర్వాత ఏ సమయంలోనైనా తిరిగి విధుల చేరే విధంగా అప్పటివరకు పనిచేసిన సంస్థ యాజమాన్యం అవకాశం కల్పించిందని ఇది కేవలం నిబద్ధతతోనే పనిచేయడంతోనే సాధ్యమైందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనకు గుర్తింపు ఇచ్చి మంచి అవకాశం కల్పించారన్నారు. సింగరేణి అంటే రాష్ట్ర మొత్తం బొగ్గు గనులుగా గుర్తింపు ఉంది కానీ సింగరేణి అంటే ఊరుగా గుర్తించడం లేదన్నారు. ఈ ప్రాంతంలో ప్రతి వ్యక్తి తమ ఊరి పేరును సింగరేణిగా రాష్ట్రానికి పరిచయం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. మూలాలను మర్చిపోకుండా గ్రామాల అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలన్నారు. సింగరేణి మండలంలోని అనేక సమస్యలను ఈ కార్యక్రమంలో మాట్లాడిన వక్తలు తన దృష్టికి తీసుకుని వచ్చారని వాటన్నింటిని తన శక్తి వంచన లేకుండా పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. సిఎస్ఆర్ నిధుల పైన ఇప్పటికే సింగరేణి అధికారితో మాట్లాడానని మరొకసారి ఈ విషయం పైన పూర్తిస్థాయిలో చర్చించి ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లి ప్రభావిత గ్రామాలకు నిధులు అందేలా చూస్తానన్నారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా హాజరైన పలువురు మాట్లాడుతూ ముఖ్యమంత్రికి ప్రజలకు వారధిగా పని చేసే గురుతర బాధ్యత ఎంతో కీలకమైనది అన్నారు. ప్రభుత్వం మునగడలో పిఆర్వోలు చాలా కీలకంగా ఉంటారని ఎటువంటి సమాచారం అయినా ప్రజలకు చేరుతుందని అన్నారు. భౌగోళికంగా దేశం మొత్తంలో తెలంగాణ రాష్ట్రం ప్రత్యేకంగా ఉంటుందని ఇక్కడ ప్రజల సైతం భిన్నమైన వాతావరణంలో విభిన్నమైన సంస్కృతులు పలు రకాల సమస్యలు నెలకొని ఉంటాయన్నారు. వాటన్నింటిని ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకొని వెళ్లి యథాక్రమంలో వాటి సమస్యలను ప్రజలకు అందించాల్సిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించాలని కోరారు. వ్యవస్థలు సక్రమ మార్గంలో నడవాలంటే పత్రిక రంగం ప్రధాన భూమిక పోషించాలని అటువంటి పత్రిక రంగంలో సుమారు 17 సంవత్సరాలుగా పనిచేసి ఆ అనుభవాన్ని అంతా రాష్ట్ర ప్రజల కోసం ఉపయోగించే అవకాశం రావడం సంతోషకరమైన విషయం అన్నారు. సింగరేణి మండలం కొత్త కమలాపురం నుంచి రాష్ట్రస్థాయికి దిగిన విజయ్ ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తాడా అనడంలో ఎటువంటి సందేహం లేదన్నారు. సొంత మండలం అభివృద్ధికి కృషి చేయాలని, రాష్ట్ర ముఖ్యమంత్రి విజయ్ పై ఉంచిన నమ్మకాన్ని నిలబెడుతూ పదవికి తాను పుట్టిన గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. కొత్త కమలాపురం గ్రామంలో యువకులపై దూదిపాల విజయ ప్రభావం స్పష్టంగా ఉందని ఆ గ్రామానికి చెందిన యువకులు పేర్కొన్నారు. గ్రామంలో మొదటి తరం విద్యావంతుడుగా విజయ్ బయటకు వచ్చాడని అదే బాటలో గ్రామంలోని తర్వాతి తరం యువత కూడా రావాలని తపన విజయ్ లో చూసామన్నారు. తను చదువుకున్న చదువును తనతో పాటుగా, చదువుకునే సమయంలో ఎదుర్కొన్న కష్టాలను అనుభవాలుగా మార్చి గ్రామానికి చెందిన యువతను ముందుండి నడిపించాడన్నారు. సమాజం మీద ఎప్పుడూ బాధ్యత కలిగి ఉండే వ్యక్తిగా విజయ వ్యక్తిత్వం ఉండేదని ఆ వ్యక్తిత్వంతోనే తన విద్య పూర్తయిన తర్వాత పాఠశాలలో వాలంటీర్ గా పాఠాలు బోధించాడన్నారు. అవకాశాలు వచ్చినప్పుడే అందిపుచ్చుకోవాలని, లేని సమయంలో అవకాశాలను కల్పించుకునే దృక్పథాన్ని గ్రామాలలోని యువకులలో పెంపొందించాడన్నారు. గ్రామానికి సంబంధించిన ఇతర దేశాలలో ఉన్న యువకులకు నేడు విజయ్ ఆదర్శంగా నిలిచాడన్నారు. విదేశాలలో చదువుకునే యువకులు గ్రామానికి సేవ చేయాలని లనీ సంకల్పం విజయ్ ముందుకు తీసుకురావడంతో విద్యతోనే మార్చగలమని నమ్మి గ్రామ కమలాపురం గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో ప్రత్యేకంగా ఒక ఉపాధ్యాయుని జీతభత్యాలు సైతం అందించేలా ఎన్నారై యువకులను ప్రోత్సహించారన్నారు. ఉన్నత స్థాయికి వెళ్లినా మూలాలను మర్చిపోని వ్యక్తిగా విజయ్ ఉన్నాడని, సమస్య ఏదైనా వెంటనే స్పందించే గుణం తన సొంతమన్నారు. రాబోయే కాలంలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. అనంతరం సమావేశానికి హాజరైన ప్రముఖులు, పలు పార్టీల నాయకులు, గ్రామస్తులు శాలువాతో ఘనంగా సత్కరించారు. కాగా విజయ్ కుమార్ తల్లిదండ్రులు దూదిపాళ్ల భాస్కరరావు, కళావతి దంపతులను కమలాపురం గ్రామస్తులతో పాటు పలువురు శాలువాలతో సన్మానించి పుష్పగుచ్చాలు అందజేశారు. అనంతరం ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షులు అనంతరం వెంకటాచారి ముగింపు ప్రసంగం చేస్తూ ప్రెస్ క్లబ్ పిలుపుమేరకు కార్యక్రమానికి హాజరైన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, ఎంపీటీసీలు ఇమ్మడి రమాదేవి, పెద్ద బోయిన ఉమా శంకర్, ప్రముఖ వైద్యులు సామినేని రాఘవులు, ఉసిరికాయలపల్లి కోటమ్మ మైసమ్మ ఆలయ చైర్మన్ పరస పట్టాభిరామారావు, ప్రముఖ న్యాయవాది నర్సింగ్ శ్రీనివాసరావు, రిటైర్డ్ ఉపాధ్యాయులు బాబుమియా, సిహెచ్ వెంకటేశ్వర్లు, మండల పాత్రికేయులు కొండపల్లి వెంకటేశ్వర్లు, అనంతరపు వెంకటాచారి, కొత్తూరి శ్రీనివాస్, పాలిక శ్రీను, తేళ్ల శ్రీనివాసరావు, పగడాల నాగేశ్వరరావు, దమ్మాలపాటి కృష్ణ, చిన్ని ప్రవీణ్ కుమార్, ముక్క వెంకటేశ్వర్లు, గూడెల్లి శ్రీనివాసరావు, జంగా నరేష్, కందుల ప్రసాదరావు, బాదావత్ రాము, బానోత్ బాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లాడలో ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు

**హాజరైన సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి**

**తల్లాడ, మార్చి 29 (ప్రజా జ్యోతి న్యూస్):**



తల్లాడ లూర్ధుమాత పుణ్యక్షేత్ర దేవాలయంలో రెవ.రెండ్ ఫాదర్ అజయ్ జోసెఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం గుడ్ ఫ్రైడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. గుడ్ ఫ్రైడే ని పురస్కరించుకొని తల్లాడ విచారణలో ఉన్నటువంటి ఎనిమిది గ్రామాలు సంఘస్తులందరూ భక్తిశ్రద్ధలతో పవిత్ర సిలువమార్గంలో ఆ ప్రభువు వారి పలికినటువంటి ఏడు మాటలు ధ్యానించుకుంటూ క్రైస్తవులందరును క్రీస్తు జ్యోతి కాలేజీ నుండి తల్లాడ విచారణ దేవాలయం వరకు సిలువ ప్రదక్షిణలు చేశారు. తొలుత సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అంబేద్కర్ నగర్ గ్రామంలో గుట్టపై శిలవమార్గం వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం తల్లాడ పట్టణంలో యేసుక్రీస్తు మోసిన సిలువను అనుసరిస్తూ ఆమె కూడా శిలువ మోశారు. విచారణ గురువులు. ఫాదర్ అజయ్ జోసెఫ్ ఈ లోక పాప పరిహారంనకై దేవుని ప్రణాళిక దానికి నెరవేర్చటానికి ఏసుక్రీస్తు ప్రాణాలు అర్పించాడు అని ఫాదర్ తెలియపరిచి ఉన్నారు. విచారణ గురువులు, సహాయ గురువులు సిస్టర్స్ సంఘ పెద్దలు సంఘస్తులు దీక్ష సహోదరి సహోదరులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన అడ్డగోడ ఐలయ్య.

**పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్.**



**కారేపల్లి, మార్చి29, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల సీనియర్ నాయకులు, బిఆర్ఎస్ పార్టీ సొసైటీ డైరెక్టర్, వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ అడ్డగోడ ఐలయ్య శుక్రవారం వైరా శాసనసభ్యులు రాందాస్ నాయక్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఐలయ్యకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఎమ్మెల్యే పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ ఐలయ్య మండలంలో సీనియర్ నాయకులని, వీరి సేవలు కాంగ్రెస్ పార్టీకి ఉపయోగకరమని అన్నారు. రాబోయే పార్లమెంటు ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించడంలో నాయకులు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పొట్ల నాగేశ్వరావు, కార్పొరేషన్ చైర్మన్ సత్యం, టిపిసి సభ్యులు సీతారాములు, ఏన్కూరు సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, కారేపల్లి సొసైటీ డైరెక్టర్ బానోతు హీరోలాల్, గుగులోత్ చింటూ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీస్తు సిలువ ఊరేగింపులో పాల్గొన్న ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్



**సత్తుపల్లి, మార్చి 30: (ప్రజాజ్యోతి)** ఏసుక్రీస్తు పొందిన శ్రమలను గుర్తు చేసుకుంటూ జరుపుకునే వేడుక గుడ్ ఫ్రైడే. ప్రపంచమంతా ఎంతో భక్తి శ్రద్ధలతో ఉపవాస దీక్షలతో జరుపుకునే ఈ కార్యక్రమాన్ని సత్తుపల్లి మౌంట్ కార్మెల్ చర్చ్ రెవరెండ్ ఫాదర్ గద్ద విజయభాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. దీనిలో భాగంగా సత్తుపల్లి పురవీధుల్లో సిలువను ఊరేగిస్తూ ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ హాజరై సిలువను మోస్తూ ఊరేగింపులో పాల్గొని క్రైస్తవ భక్తులకు ముందస్తు ఈస్టర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ సుపీరియర్ ఫాదర్ కృప చారి, సహాయకు గురువులు జార్నేస్, కన్యకా స్త్రీలు (సిస్టర్స్) అధిక సంఖ్యలో క్రైస్తవ భక్తులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీ ధరకే అమ్మాలి

**వైరా ఏడిఏ టీ కరుణశ్రీ**



**కారేపల్లి, మార్చి 29, ప్రజాజ్యోతి:** ఎరువులను ఎమ్మార్పీ ధరకే అమ్మాలి. ఎక్కువగా అమ్మకూడదని వైరా ఏడిఏ టి.కరుణశ్రీ అన్నారు. శుక్రవారం సింగరేణి మండలంలోని పలు ఎరువుల దుకాణాల్లో వైరా డివిజన్ ఏ డి ఏ టీ. కరుణశ్రీ తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సాధారణ తనిఖీల్లో భాగంగా మండలంలోని ఐదు షాపుల్లో తనిఖీలు చేయడం జరిగిందన్నారు. డీలర్లు తప్పనిసరిగా పిఓఎస్ మిషన్ ద్వారా, ఆధార్ కార్డు ద్వారా మాత్రమే లావాదేవీలు జరపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి కే. ఉమామహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

# పాయపూరు పెద్ద చెరువు పాస్ పుస్తకాలపై విచారణ జరిపించండి

**సర్వే నిర్వహించి భూములను స్వాధీనం చేసుకోవాలి**

**ఆర్డీవోకు ఆయకట్టు రైతుల ఫిర్యాదు**



**కల్లూరు మార్చి 29(ప్రజాజ్యోతి):** మండలం లోని పాయపూరు పెద్ద చెరువు ముంపు భూములలో అక్రమంగా పాస్ పుస్తకాలు పొందిన రైతులపై పాస్ పుస్తకాలు జారీ చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని పాయపూరు చెరువు ఆయకట్టు రైతులు కోలేటి శ్రీను,గజ్జల కృష్ణయ్య, ఎన్ వీరన్న,నుంసావత్ చందు, రాములు ధరావత్ రామకృష్ణ , నూన్ సావత్ అమ్మ ,ధరావత్ రాంబాబు,నుంసావత్ నాగులు కల్లూరు ఆర్డీవో కు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పాయపురు చెరువు ఆయకట్టు రైతులు శుక్రవారం విలేకరులతోమాట్లాడుతూ చెరువు ఆక్రమణ విషయంపైఆర్డీవోకు ఫిర్యాదు చేసామన్నారు. పాయపూరు పెద్ద చెరువు ముంపు గురయ్యే లోతట్టు భూములకు అక్రమంగా పట్టాలు చేయించుకుని,పాస్ పుస్తకాలు పొందిన రైతులుఅదే చెరువు మట్టి త్రవ్వి భూముల ఎత్తు పెంచుతున్నారని అదేవిధంగా చెరువుకు మూడు వైపుల నుండి కట్టలు పోయటం వల్ల చెరువు నానాటికి కుచించుకుపోతుందని రైతుల ఆందోళన వ్యక్తం చేశారు. 107 ఎకరాల విస్తీర్ణం గల ఈ చెరువు ఆయకట్టులో సుమారు 400 ఎకరాల భూములు సాగుతున్నాయని రైతులు పేర్కొన్నారు. అక్రమంగా పట్టాలు పొందిన కొంతమంది వ్యక్తులు చెరువు శిఖం, ముంపు భూములను ఆక్రమించుకొని మట్టితోలి ఎత్తు పెంచడంతో చెరువు వైశాల్యంచాలావరకు తగ్గిపోయిందని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. పాయపూరు పెద్ద చెరువుకు సంబంధించిన సుమారు 70 ఎకరాలకు పైగా అక్రమార్కుల ఆధీనంలో ఉందని రైతులు స్పష్టం చేశారు. వెంటనే సర్వే నిర్వహించి చెరువు సంబంధించిన భూమిని అక్రమార్కుల నుండి స్వాధీనం చేసుకొని,అక్రమ పద్ధతుల ద్వారా పహానిలో ధరణిలో నమోదయిన పొందిన పాస్ పుస్తకాలను వెంటనే రద్దు చేయాలని రైతులు ఆర్డీవోను కోరారు.

# కారేపల్లిలో ఘనంగా గుడ్ ఫ్రైడే

**కారేపల్లి, మార్చి 29, ప్రజాజ్యోతి:**
సింగరేణి మండల కేంద్రం కారేపల్లి పెట్రోల్ బంక్ సమీపం లోని ఆర్ సి ఎమ్ చర్చిలో శుక్రవారం గుడ్ ఫ్రైడే వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగాయి. క్రైస్తవులు క్రీస్తు మరణాన్ని స్మరించుకుంటూ 40 రోజులుగా అనేకమంది ఉపవాస దీక్షలు చేశారు. శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు క్రీస్తు మరణాన్ని గుర్తు చేసుకుంటూ చర్చిలో ప్రార్థనలు చేశారు. గుడ్ ఫ్రైడే సందర్భంగా మండల కేంద్రంలో 14 స్థలాలలో సిలువను మోస్తూ ప్రార్థనలు చేశారు. ఈ సందర్భం గా రెవరెండ్ ఫాదర్ ప్రకాష్, ఫాదర్ వినయ్ మాట్లాడుతూ...మానవాళి కోసం ఏసుప్రభు చేసిన కృషి, త్యాగాలను క్రైస్తవ సోదరులకు వివరించారు. క్రీస్తు సిలువలో పలికిన ఏడు మాటలు క్రైస్తవ మార్గంలో నడుస్తున్న వారికి ఎన్నో ఆధ్యాత్మిక సత్యాలను నేర్పిస్తాయన్నారు. ప్రతి ఒక్కరూ సత్య



మార్గాన్ని అలవర్చుకోవలన్నారు. తల్లిదండ్రుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. మనిషి చనిపోయేంతవరకు ఏసుప్రభువు బోధనలను స్మరించుకుంటూ సమాజానికి, ప్రజలకు ఎలా ఉపయోగకరంగా ఉండాలో తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్మల స్కూల్ సిస్టర్స్, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# 42వ వసంతంలోకి తెలుగుదేశం

**- ఘనంగా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు చేసుకున్న పార్టీ శ్రేణులు**

**- నందమూరి తారక రామారావు చిత్రపటానికి నివాళులు**

**బోనకల్, మార్చి 29, ప్రజాజ్యోతి:** తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండల కేంద్రంలోని పాత తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు రావుట్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగినది. పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు నందమూరి తారకరామారావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు కేక్ కట్ చేసి అందరికీ స్వీట్స్ పంచడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ప్రతి పేదవాడికి కూడు,గూడు,గుడ్డ ఇవ్వాలని నినాదంతో ఆనాడు రాష్ట్రంలో నెలకొని ఉన్న పరిస్థితులకు వ్యతిరేకంగా 1982వ సంవత్సరం మార్చి 29న తెలుగుదేశం పార్టీని స్థాపించి కేవలం 9 నెలల్లోని అధికారం చేపట్టి, ఎన్నో వినూత్నమైన సంక్షేమ పథకాలను ప్రజలకు అందించిన ఘనత ఎన్టీఆర్ కి దక్కుతుందని అన్నారు. కిలో రెండు రూపాయలకే బియ్యం పక్కా గృహాలు జనతా వస్త్రాలు, రైతులకు తక్కువ ధరకే కరెంటు, మహిళలకు ఆస్తిలో సగం హక్కు, పటేల్ పట్వారి వ్యవస్థని రద్దుచేసి మండల వ్యవస్థను తీసుకువచ్చారని అన్నారు. బడుగు బలహీన వర్గాలకు,మహిళలకు రాజకీయంగా ప్రవేశం కల్పించి చట్టసభల్లో పంపించిన ఘనత తెలుగుదేశం కి దక్కుతుందని అన్నారు తెలుగువారి కీర్తి ప్రతిష్టలను ప్రపంచ నలుమూలల వ్యాపించ చేసిన వ్యక్తి స్వర్గీయ ఎన్టీఆర్ అని, తెలుగు జాతి ఉన్నంత కాలం తెలుగువారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయే వ్యక్తి ఎన్టీఆర్ అని



అన్నారు, ఆనాటి నుండి నేటి వరకు తెలుగుదేశం పార్టీ పేద ప్రజల కోసం పనిచేస్తుందని ప్రస్తుతం రాష్ట్రంలో, దేశంలో తెలుగుదేశం పార్టీ పొత్తు కోసం అనేక పార్టీలు పాకులాడుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి సాదినేని హనుమంతరావు, తెలుగు యువత కార్యదర్శి మైనేని రవికుమార్, తెలుగుదేశం నాయకులు బందం అనిల్,గంగుల శ్రీనివాసరావు, మండిపూడి గోర్కే, సూర్యదేవర రమేశ్,రావూరి మంగయ్య ,ఎస్కే ఖాసీం సాహెబ్, కన్నెపోగు రవీంద్ర,తాత శ్రీనివాసరావు,కంచేటి వెంకటేశ్వర్లు, మామిళ్ల కొండలరావు, చావా సురేష్, పులగం హనుమంతరావు,పంజి దేవదాసు,మేడిపల్లి శ్రీనివాసరావు,రాచబంటి నవీన్,ఎస్.కె నాగులు,గౌరాజు నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ఖమ్మం మార్చి 29 ప్రజాజ్యోతి : తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రివర్యులు, స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు గారు 1982 మార్చి 29న స్థాపించి నేటికి 42 సంవత్సరాల గడిచిన సంధర్భంగా నేడు ఆవిర్భావ దినోత్సవం ఖమ్మం పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి కేతినేని హరిష్ చంద్ర ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది, వారు మాట్లడుతూ తెలుగు రాష్ట్రాలలో అప్పటి




ఉమ్మడి రాష్ట్రంలో 42 సంవత్సరాల క్రితం తెలుగుదేశంపార్టీనీ స్థాపించిన స్వర్గీయ నందమూరి తారక రామారావు గారు కేవలం 9 నెలల్లో రాష్ట్ర నలుమూలల రథయాత్రలు చేసి ఎంతో శ్రమించి అధికారంలోకి తీసుక వచ్చిన ఘనత ఎన్టీఆర్ కి దక్కిందని అలాగే ప్రపంచ చరిత్రలో పార్టీని స్థాపించి అతి కొద్ది రోజుల్లో ప్రభుత్వాన్ని చేపట్టి రికార్డులు తిరగరాసి చరిత్ర సృష్టించిన ఎన్టీఆర్ గారు ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టిన తర్వాత అనేక సంక్షేమ పథకాలు రెండు రూపాయల కిలో బియ్యం, జనత వస్త్రాలు, మహిళలకు ఆస్తిలో సమానహక్కు, పక్కా గృహ నిర్మాణ పథకం, పట్వారి పటేల్ వ్యవస్థ రద్దు, మాండలిక వ్యవస్థ, బడుగు బలహీనవర్గాలకు రాజకీయ రంగంలో మరియు మహిళలకు స్థానిక సంస్థలలో అవకాశం కల్పించి అస్తిలో సమాన హక్కు అలాగే రైతులకు 50 రూపాయలకు కరెంట్ పై స్లాబ్ పద్ధతి రాజకీయరంగంలో తెలుగు ప్రజలకు ఒక గుర్తింపు తెచ్చిన ఘనత ఎన్టీఆర్ అని, అలాగే సినీ రంగంలో దేవుళ్ళ పాత్రలలో లీనమై చరిత్ర సృష్టించిన ఎన్టీఆర్ గారికి వెంటనే కేంద్ర ప్రభుత్వం భారతరత్న బిరుదు వెంటనే ప్రకటించాలని, గత రెండు నెలలుగా ఖమ్మం జిల్లా కార్యాలయంలో సంతకాల సేకరణ పోస్ట్ కార్డు ఉద్యమం విజయవంతం జరిగింది, వారికి భారతరత్న ఇస్తే ప్రపంచ తెలుగు ప్రజలు ఎంతో సంతోషిస్తారని ఆయన అన్నారు, అనంతరం కార్యాలయంలో అన్నదాన కార్యక్రమం జరిగింది, ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పారుపల్లి సురేష్, ఆర్ఎం వరలక్ష్మి, (ఎం పి పి ఎన్కుర్) ప్యారిస్ వెంకన్న ,మండపల్లి రజిని, పోటు సరస్వతి, మంద వెంకటనారాయణ, కూచిపూడి జై, కన్నేటి పృథ్వీ, మందపల్లి కోటేశ్వరరావు చింతనిప్పు నాగేశ్వరరావు, నల్లమల రంజిత్, నల్లమల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# రంగస్థలం నటుడు దూడిపాల వీరభద్రం మృతి

**- తన మృతదేహాన్ని ఖమ్మం మమతా మెడికల్ కాలేజీకి డొనేట్ చేసిన వీరభద్రం**

**- వీరభద్రం మృతి యూనియన్ కి తీరని లోటు - వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రాథోడ్**



**బోనకల్, మార్చి 28, ప్రజాజ్యోతి:** రంగస్థలం నటుడు, ఎన్నో సినిమాలలో మరెన్నో టీవీ సీరియల్ లో అద్భుతంగా నటించినటువంటి వ్యక్తి దూడిపాల వీరభద్రం మృతి తెలంగాణ మూవీ టీవీ డిజిటల్ ఆర్టిస్ట్ యూనియన్ కు తీరనిలోటని ఆ యూనియన్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రాథోడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మధిర ప్రాంతానికి చెందిన వ్యక్తి కొన్ని వందల స్టేజీలపై అద్భుతమైన నాటకాలను ప్రదర్శిస్తూ... అదే క్రమంలో ఆర్టీసీలో ఉద్యోగగా విధులు నిర్వహిస్తూ... కళారంగంపై మక్కువతో సినీ ఇండస్ట్రీలో ఆర్టిస్ట్ గా ఎదగాలని తపనతో వీరభద్రం హైదరాబాదు తరలి వచ్చారని మరి అక్కడ ఎన్నో సినిమాలలో మరెన్నో టీవీ సీరియల్ లో నటిస్తూ ఎంతోమందికి వేషాలు ఇప్పించుకుంటూ సహాయ సహకారాలు అందించేవాడని, అదే కాక తెలంగాణ మూవీ టీవీ డిజిటల్ ఆర్టిస్ట్ యూనియన్ ఫౌండర్ మెంబర్ గా ఉంటూ యూనియన్ అభివృద్ధికి ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారని అన్నారు. అదేవిధంగా మా అసోసియేషన్ లో కూడా మెంబర్ షిప్ కలిగినటువంటి వ్యక్తి వీరభద్రమని మరి ఏ క్యారెక్టర్ నైనా అలవోకగా నటిస్తూ సినీ ఇండస్ట్రీలో మంచి గుర్తింపు కు వచ్చే సమయంలో అనారోగ్యానికి గురై మృతి చెందడం చాలా బాధాకరమని , మరో గొప్ప విషయం మరో గొప్ప విషయం చెప్పాలంటే వీరభద్రం సమాజంలో ఎన్నో సేవలు చేసుకుంటూ గత ఐదు సంవత్సరాల క్రితం తన మరణ అనంతరం తన దేహాన్ని మమత మెడికల్ కాలేజీకి డొనేట్ చేయటం నిజంగా ఆయన వ్యక్తిత్వం ఏమిటో నిరూపించారని రాథోడ్ ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ మూవీ టీవీ డిజిటల్ ఆర్టిస్ట్ యూనియన్ లో 1300 మంది సభ్యులు ఉన్నారని మరి ప్రతి ఒక్కరికి పరిచయం ఉన్న వ్యక్తి వీరభద్రమని అలాంటి వ్యక్తికి ఇలా కానరాని లోకాలకు వెళ్లిపోవడంతో యూనియన్ పెద్దలు ఆర్టిస్టులు వారి సానుభూతిని కుటుంబ సభ్యులకు తెలియజేశారని అన్నారు. వీరభద్రం కి ఫోన్ ద్వారా నివాళులు అర్పించిన వారిలో తెలంగాణ మూవీ టీవీ డిజిటల్ ఆర్టిస్ట్ యూనియన్ గౌరవ అధ్యక్షులు 30 ఇయర్స్ ఇండస్ట్రీ పృథ్వీరాజ్, యూనియన్ ఆల్ కమిటీ చైర్మన్ నందూరి రాము, యూనియన్ ప్రెసిడెంట్ రాజశేఖర్, వైస్ ప్రెసిడెంట్ పద్మ రేఖ, జనరల్ సెక్రటరీ నూకరాజు, కోశాధికారి ఎస్సారెస్ ప్రసాద్, జాయింట్ సెక్రెటరీ లు రామ్మోహన్, రజిని శ్రీకళ, ఆర్గనైజింగ్ సెక్రటరీ కేపీ రెడ్డి , పి ఆర్ ఓ గోంగూర శ్రీనివాసరావు మరియు ఎగ్జిక్యూటివ్ మెంబర్స్, యూనియన్ లో ఉన్న సీనియర్ ఆర్టిస్టులు సభ్యులు వందల సంఖ్యలో వీరభద్రం మృతికి వారి కుటుంబ సభ్యులకు ఫోన్ ద్వారా ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# డాక్టర్ జూగుంట్ల.శ్రీనివాస రావుకు ఘన సన్మానం




**ఖమ్మం హెల్త్ మార్చి 29 ప్రజా జ్యోతి**

గౌరవ డాక్టరేట్ అవార్డ్ గ్రహీత శ్రీ జూగుంట్ల.శ్రీనివాస రావు కి శ్రీ జయవిలాసిని డెవల్పర్స్అండ్ నిర్మాణ సంస్థ ప్ర.లిమిటెడ్ ఖమ్మం వారిచే ఘన సన్మానం జరిగింది . ఈ సందర్భంగా జాబిల్లి హోమ్స్ సీఎండీ డాక్టర్ వై సైదులు మాట్లాడుతూ శ్రీనివాసరావు కి గౌరవ డాక్టరేట్ అవార్డ్, తెలంగాణ ప్రభుత్వం చే దళిత రత్న, జాతీయ అంబేద్కర్ సేవారత్న అవార్డులు రావటం వారి సేవాకార్యక్రమాలకు నిదర్శనమని అన్నారు . అనంతరం సంస్థ లోని అందరూ శ్రీనివాస రావు మానవతా వాది , డా బాబాసాహెబ్ ఆశయాలను సాధించటానికి నిత్యం ఆలోచించటం గొప్ప మనసుకు గుర్తు అని కొనియాడారు . ఈ సన్మాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సిఎండి.డా" కుంచపు.రాంబాబు పాల్గొని అభినందనలు తెలిపారు . డా"జూగుంట్ల.శ్రీనివాస రావు డా.బాబాసాహెబ్ భావజాల ప్రచారకులుగా పనిచేస్తూ , పేద విద్యార్థుల పై చదువులకై ఆర్థిక సహాయం చేయటం , పేద రోగుల , అనాథల దీనస్థితి చూసి ఆదుకోవడం శ్రీనివాసరావు ప్రత్యేకత అని మానవ హక్కుల పరిరక్షణ సంస్థ జిల్లా చైర్మన్ చిలకబత్తిని.కనకయ్య అన్నారు . డా.శ్రీనివాసరావు సతీమణి శ్రీమతి జూగుంట్ల.రమాదేవి మాట్లాడుతూ నా భర్త శ్రీనివాస్ సమాజ హితం కొరకే పనిచేస్తారని , ప్రజల కష్టాలను తన కష్టాలుగా అర్థం చేసుకుని స్పందిస్తారని , అదే నాకు ఇష్టం అని అందుకే వారిని అనుసరిస్తానని , గొప్ప మానవతావాది నా భర్త అని అందుకు నాకెంతో గర్వంగా ఉందని అన్నారు . శ్రీ జయవిలాసిని దేవలపర్స్ మరియు నిర్మాణ సంస్థ ప్ర.లిమిటెడ్ డైరెక్టర్స్ అందరూ పాల్గొని తమ తమ అనుబంధాలనూ గుర్తు చేసుకొని హృద్యపూర్వక అభినందనలు తెలియజేశారు . డా.జూగుంట్ల.శ్రీనివాస రావు స్పందిస్తూ తన తోటి మిత్రులు అందరికి ధన్యవాదాలు తెలుపుతూ తన జీవితము అనేక శ్రమలతో మిళితమైందని , శ్రమిస్తే విజయాల బాట కనిపిస్తుందని , మనం వచ్చిన నాటి పరిస్థితులే నా జీవితానికి చుక్కాని అని , అందరూ బాగుండాల అనే వ్యక్తి ఆదర్శంగా నిలుస్తాడని , నా తల్లిదండ్రులు , నా సతీమణి రమాదేవి నాకు బలం అని చెప్పుకున్నారు . ఘనమైన సత్కారం చేసిన డైరెక్టర్స్ కు మరియు ఎం.డి.కుంచపు.రాంబాబు కు ధన్యవాదాలు జై భీములు చెప్పారు . భారత తపాలా శాఖలో ఉద్యోగిగా పనిచేస్తూ తపాల జీవిత బీమా(%ూా×%)లో జిల్లా మరియు రాష్ట్ర స్థాయిలో (ప్రథమ) ముందు వరుసలో ఉండి దేశస్థాయిలో 2013-14 లో 10 కోట్ల వ్యాపారం చేసి గౌరవ పోస్టర్ డిపార్ట్మెంట్ డైరెక్టర్ జనరల్ చేతుల మీదుగా టాప్ 2 అవార్డ్ అందుకున్నారు . పోస్టల్ డిపార్ట్మెంట్ రాష్ట్ర అధ్యక్షులుగా గత 15 సంవత్సరాలుగా అనేక అవార్డులు పొందారు . ఆల్ ఇండియా తపాలా శాఖలో ఎస్సీ ఎస్టీ ఆర్గనేషన్లో రాష్ట్ర , జిల్లా కార్యదర్శిగా మరియు రాష్ట్ర అధ్యక్షులుగా ఆల్ ఇండియా ప్రచార కార్యదర్శిగా ఉద్యోగుల సంక్షేమం కొరకు నిరంతరం పాటుపడుతున్నారు . ఈ కార్యక్రమంలో సీనియర్ డైరెక్టర్ అంబాల వెంకటేశ్వర్లు మరియు డైరెక్టర్లు రామకృష్ణ రెడ్డి , రామారావు , జె సునీల్ , విజేందర్ , శ్రీకాంత్ , రవికుమార్ , %జీఎణ% మార్కెటింగ్ మిత్రులు/రాలు , ఏపూరి ప్రేమ కుమార్ , మొల ప్రేమ కుమార్ , వీరబాబు , సురేష్ , శిల్ప , ఉమా , ఝాన్సి , శ్రీ విద్య , ఇంకా తదితర %జీఎణ% సిబ్బంది , డా.జమ్మి. వీరబాబు , ఉయ్ ఆర్ ఫర్ యూ సంస్థ ఫౌండర్ చిలకబత్తిని శ్రీకాంత్ పాల్గొన్నారు .

## పుట్టినరోజున పండ్లు పంపిణీ చేసిన చిన్నారి



**కారేపల్లి, మార్చి29, ప్రజా జ్యోతి**

సింగరేణి గ్రామానికి చెందిన చిన్నారి బన్వితా శ్రీ వినూత్నంగా తన పుట్టినరోజు వేడుకలకు పండ్లు రొట్టెలు పంపిణీ చేసింది. సింగరేణి గ్రామానికి చెందిన గంగరబోయిన మురళి సునీతా దంపతుల చిన్న కుమార్తె బన్విత శ్రీ శుక్రవారం పుట్టినరోజు సందర్భంగా మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేసింది. చిన్నారి తన బాబాయి గంగరబోయిన సాయి పూర్ణరావు, అక్క దర్శిని శ్రీ తో కలిసి పుట్టినరోజు సందర్భంగా పండ్లు పంపిణీ చేయాలని ఆకాంక్షించింది వెంటనే వారి సహకారంతో ఆరోగ్య కేంద్రంలో పండ్లు పంపిణీ చేసింది. యూకేజీ చదువుతున్న చిన్నారి పుట్టినరోజు వేడుకలను ఇలా సామాజిక కోణంలో చేసుకోవడం పట్ల అక్కడ చిన్నారి వయసు చిన్నది కానీ మనసు మాత్రం పెద్దది అంటూ పలువురు బన్వితశ్రీ ని అభినందించి, పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

## సింగరేణి గ్రామ చరిత్రను సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తా

కారేపల్లి, మార్చి 29, ప్రజా జ్యోతి:



సింగరేణి మండలం సింగరేణి గ్రామం యొక్క చరిత్ర ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని ముఖ్యమంత్రి పి.ఆర్.ఓ దూదిపాళ్ళ విజయ్ అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పి.ఆర్.ఓ గా నియమితులైన దూదిపాళ్ళ విజయ్ శుక్రవారం మొదటిసారిగా తన సొంత మండలం అయిన సింగరేణి మండలానికి వచ్చారు.ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టు,సామాజిక కార్యకర్త ఇందుర్తి సురేందర్ రెడ్డి సింగరేణి గ్రామ చరిత్రపై తాను రాసిన పుస్తకాన్ని విజయ్ కు అందించారు. సింగరేణి గ్రామ సమస్యలు,కారేపల్లి జంక్షన్ లో రైళ్ల రాకపోకలు, సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని సురేందర్ రెడ్డి విజయ్ ను కోరారు.ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ సింగరేణి గ్రామ చరిత్ర పుస్తకాన్ని ముఖ్యమంత్రి కి అందించడమే గాక సింగరేణి గ్రామ మరియు మండల సమస్యలను, రైల్వే సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు భీమవరపు శ్రీనివాసరావు, ప్రెస్ క్లబ్ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## పలు శుభకార్యక్రమాలకు హాజరైన దయాకర్ రెడ్డి

**ఖమ్మం మార్చి 29 ప్రజాజ్యోతి**



ఖమ్మం నియోజక వర్గ పరిధిలో శుక్రవారం జరిగిన పలు శుభకార్యక్రమాలకు మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి హాజరయ్యారు. ఖమ్మం అర్బన్ బల్లేపల్లిలో మద్దిన్ని జీవన్ కుమార్ నూతన గృహ ప్రవేశ వేడుకలో ఆయన పాల్గొని,అభినందనలు తెలిపి పట్టు వస్త్రాలను కానుకగా అందించారు. అదేవిధంగా రఘునాథపాలెం మండలం పుఠానితండాలో జరిగిన బానోత్ శంకర్ నాయక్ కుమారుని వివాహ రిసెప్షన్ వేడుకకు హాజరయ్యారు. నూతన వధూవరులకు పట్టు వస్త్రాలను కానుకగా అందించి, నిండు నూరేళ్ళు చల్లగా ఉండాలని దీవించారు. వారి వెంట కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## దొండేటి అనసూయమ్మ చిత్రపటానికి నివాళి

**సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్**



**తిరుమలయపాలెం, మార్చి 29, ప్రజాజ్యోతి :** మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామానికి చెందిన యుటిఎఫ్ సీనియర్ నాయకులు కీర్తిశేషులు దొండేటి రామచంద్రయ్య సతీమణి ఆదర్శమూర్తి దొండేటి అనసూయమ్మ ఇటీవల వృద్ధాప్యంతో మృతి చెందడంతో ఆమె చిత్రపటానికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ పూలమాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా సుదర్శన్ మాట్లాడుతూ అనసూయమ్మ కమ్యూనిస్టు ఉద్యమానికి అండదండగా ఉండి ఎంతోమంది కార్యకర్తలను ప్రోత్సహించి కమ్యూనిస్టు ఆర్గనైజర్లకు తన ఇంటినే కేంద్రంగా చేసుకొని కార్యకర్తలకు సహకరించే వారని ఆమె మరణం పార్టీకి తీరని లోటు అని ఆమె ఆశయాలు సాధన కోసం కార్యకర్తలందరూ పనిచేయాలని అని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను, పప్పుల ప్రసాద్, పప్పుల ఉపేందర్, యుటిఎఫ్ మండల నాయకులు దొండేటి శ్రీనివాసరావు, కల్లూరి శరత్, డైరెక్టర్ చల్లా వెంకటేశ్వర్లు, రామనబోయిన రవి, పిట్టల పాపారావు, దొడ్డ లింగస్వామి, దొండేటి నిర్మల్ రావు, పద్మనాభుల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

**టిఆర్ఎస్ నాయకులు తూముల అభిలాషరావు ఆధ్వర్యంలో**

## రంజాన్ సందర్భంగా ఇఫ్తార్ విందు

**ఖమ్మం అర్బన్ మార్చ్ 29 ప్రజాజ్యోతి**



రంజాన్ సందర్భంగా ఇఫ్తార్ విందును ముస్లిం సోదరులకు బి.ఆర్.ఎస్ యువజన రాష్ట్ర విభాగ నాయకులు తూముల అభిలాషరావు ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందును పెద్ద ఎత్తున ఇవ్వడం జరిగింది స్థానిక గట్టయ్య సెంటర్లోని హీరో కిడ్స్ స్కూల్ నందు ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును ఇవ్వటం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ గత 12 సంవత్సరాల నుండి ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తెలియజేసినారు. అదే విధంగా మతసామరస్యాన్ని ఐక్యతను చాటుతూ ఓ యువ ముస్లిం ఏటా రంజాన్ మాసం ఇఫ్తార్ విందును చేస్తున్నాడు. తాజాగా 12వ ఏట కూడా దానికి కొనసాగించడం సంతోషంగా ఉందని ఈ సందర్భంగా ఓ ప్రకటనలో ఆయన తెలియజేసినారు.

## భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే వేడుకలు

**బోనకల్, మార్చి 29, ప్రజాజ్యోతి:** మండలంలోని పలు గ్రామాల్లో చర్చిల్లో శుక్రవారం గుడ్ ఫ్రైడే వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగాయి. క్రైస్తవులు క్రీస్తు మరణాన్ని స్మరించుకుంటూ 40 రోజులుగా అనేకమంది చేస్తున్న ఉపవాస దీక్షలు గురువారంతో ముగిశాయి. శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 3 గంటల వరకు క్రీస్తు మరణాన్ని గుర్తు చేసుకుంటూ చర్చిలో ప్రార్థనలతో గంటలు మోగించారు. ఈ సందర్భం గా చర్చి పాస్టర్ రెవరెండ్ అమృతయా మాట్లాడుతూ...మానవాళి కోసం ఏసుప్రభు చేసిన కృషి,త్యాగాలను క్రైస్తవ సోదరులకు వివరించారు. క్రీస్తు సిలువలో పలికిన ఏడు మాటలు క్రైస్తవ మార్గంలో నడుస్తున్న వారికి ఎన్నో ఆధ్యాత్మిక సత్యాలను నేర్పిస్తాయన్నారు. ప్రతి ఒక్కరూ సత్య మార్గాన్ని అలవర్చుకోవలన్నారు. తల్లిదండ్రుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో మతోన్మాదానికి చోటు లేదు

**- జిల్లాలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చూడాలి - సీపీఐ (ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్**



**ఖమ్మం మార్చి 29 ప్రజాజ్యోతి :** జిల్లాలో రాజకీయాలు కలుషితమయ్యాయని, జిల్లాలోని ప్రజాస్వామ్యవాదులు జాగ్రత్తగా వుండాల్సిన అవసరం వుంది అనిలి సీపీఐ (ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్ అన్నారు. ఖమ్మంలో మతోన్మాదానికి చోటు లేదని తెలిపారు. జిల్లాలో కులమత తారతమ్యాలు లేకుండా జీవించే వాతావరణాన్ని కమ్యూనిస్టులు కల్పించారన్నారు. అటువంటి వాతావరణాన్ని విచ్ఛిన్నం చేసే చర్యలకు బీజేపీ దిగుతోందన్నారు. జిల్లా ప్రజా సమస్యలపై ప్రతి సందర్భంలోనూ కమ్యూనిస్టులు, లౌకిక పార్టీలు జిల్లా జిల్లా ప్రజల కోసం నిరంతరం పోరాటాలు చేశాయని గుర్తు చేశారు. మతోన్మాద రాజకీయాలు జిల్లాలోకి రాకుండా చూడాల్సిన బాధ్యత లౌకిక, ప్రజాస్వామ్యవాదులపై వుంది అని తెలిపారు. మతోన్మాద శక్తులకు జిల్లా ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని ఆయన కోరారు. తాగునీటి ఎద్దడి నియంత్రణకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. స్థానిక సుందరయ్య భవనంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీకాంత్ మాట్లాడారు. జిల్లాలో నీటి ఎద్దడి తీవ్రంగా ఉందన్నారు. గ్రామాలు, నగరాల్లో నాలుగైదు రోజులకు ఒకసారి నీరు ఇస్తున్నారని తెలిపారు. ప్రభుత్వానికి ముందస్తు ప్రణాళిక లేని కారణంగానే తాగునీటి సమస్య ఉత్పన్నమవుతుందన్నారు. సాగర్ ఆయకట్టులో పొలాలు ఎండిపోతున్నాయని, ట్రాక్టర్లతో నీటి తడులు ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. కొన్ని ప్రాంతాలను మాత్రమే అభివృద్ధి చేస్తే.. మిగతా ప్రాంతాల నుంచి వ్యతిరేకత వస్తుందని హెచ్చరించారు. గత పాలకులు ఇదే తరహా పాలన చేయడం వల్లనే ప్రజలు దానిని తిరస్కరించాలని తెలిపారు. జిల్లాలో పరిశ్రమలు, కార్మికులు ఎక్కువగా ఉన్న దృష్ట్యా ఖమ్మం కేంద్రంగా ఈఎస్ఐ హాస్పిటల్ ఏర్పాటు చేయాలని కోరారు. తీగల బ్రిడ్జి, ఆర్సీసీ వాల్ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తిచేయాలని డిమాండ్ చేశారు. మున్నేరుపై రంగనాయకుల గుట్ట వద్ద మరో వంతెన నిర్మించాలని, వ్యవసాయ మార్కెట్ కు వచ్చే వాహనాలకు ఇది సౌకర్యవంతంగా ఉంటుందని సూచించారు. ఖమ్మం జిల్లాలో మతోన్మాదానికి చోటు లేదని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై . విక్రమ్, కళ్యాణం వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

# ఆదర్శ వివాహాల ద్వారా సమాజంలో మార్పు తీసుకురావచ్చు

**బి వి కే జనరల్ మేనేజర్ వై శ్రీనివాసరావు**




**ఖమ్మం మార్చి 29 ప్రజాజ్యోతి.** ఆదర్శ వివాహాల ద్వారా సమాజంలో మార్పు తీసుకురావచ్చని అందుకే యువత ఆడంబరాలకు పోకుండా ఆదర్శంగా చేసుకొని సమాజానికి ఉపయోగపడే విధంగా ఉండాలని బివికే జనరల్ మేనేజర్ వై శ్రీనివాసరావు గారి పిలుపునిచ్చారు.స్థానిక సుందరయ్య భవనంలో డివైఎఫ్ఐ ఖమ్మం జిల్లా కమిటీ నిర్వహిస్తున్న చేగువేరా ఆదర్శ వివాహ వేదిక ద్వారా షేక్ షరీఫ్ ,షేక్ ఇస్రాత్ ల వివాహం 61వ ఆదర్శ వివాహం గా రిటైర్డ్ టీచర్ షేక్ అఫ్జల్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. బీవీకే జనరల్ మేనేజర్ ఆచార్యులుగా వ్యవహరిస్తూ ఈ వివాహాన్ని జరిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో నేటి యువత పెళ్ళంటే చాలా ఆడంబరాత్మ చేసుకుంటున్నారని, రకరకాల ఖర్చులు పెడుతున్నారని, దీనివల్ల సమాజానికి ఉపయోగపడేది ఏమీ ఉండదని ఆయన సందర్భంగా అన్నారు. ఆడంబరాలకు వెళ్లకుండా ఆదర్శ వివాహాలు చేసుకోవడం ద్వారా సమాజంలో మార్పు తీసుకురావచ్చు అని, కులం మతం ప్రాంతం ఇతర సమస్యలతో ఇబ్బంది పడుతున్న వారు ఈ కులాంతర మతం చేసుకోవడం ద్వారా సమాజంలో కులం మతం పోవడానికి ఉపయోగపడుతుందని అంబేద్కర్ చెప్పిన మాటలను గుర్తు చేశారు. ఈ సందర్భంగా షేక్ అఫ్జల్ మాట్లాడుతూ ఆదర్శ వివాహాలు చేసుకున్నటువంటి వాళ్ళు సమాజంలో ఆదర్శంగా ఉండాలని వాళ్ళని చూసి ఇతరులు నేర్చుకునే విధంగా ఉండాలని ఆయన సందర్భంగా గుర్తు చేశారు. డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆదర్శ వివాహాలు మంచిగా ఉంటూ ఉన్నాయని , డివైఎఫ్ పై నిర్వహించిన 60 వివాహాలు ఆదర్శంగానే జీవిస్తున్నారని ఆయన సందర్భంగా గుర్తు చేశాడు. డివైఎఫ్ఐ నిర్వహిస్తున్న ఈ ప్రయత్నాన్ని ఆయన ప్రశంసించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్ మాట్లాడుతూ కులం మతం ప్రాంతం నీతి జాతి డబ్బు పరువు పేరుతోనే నిజమైన ప్రేమికులను విడదీస్తున్నారని. అలా విడదీయకుండా వాళ్ళని కలిపేందుకు ప్రయత్నం చేయాలని ఆయన అన్నారు. అలా విడదీస్తున్న వారు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆత్మహత్యలు చేసుకోవద్దని నిజమైన ప్రేమను గెలిపించుకోవాలని ఆయన అన్నారు. నిజమైన ప్రేమికులు తల్లిదండ్రులు కూడా ఒప్పించి వివాహాలు చేసుకోవాలని ఆయన వారికి గుర్తు చేశారు. ప్రేమించడం ఒక్కటే సరికాదని వాళ్ళ కాళ్ళ పైన వాళ్ళ నిలబడి సమాజాన్ని కూడా ఆదర్శంగా ఉండాలని ఆయన సందర్భంగా గుర్తు చేశారు. 61వ ఆదర్శ వివాహం చేసుకున్న వధూవరులకు శు భాకాంక్షలు తెలియజేశారు, పాల్గొన్న అందరికీ ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వధూవరులబంధువులు, స్నేహితులు డివైఎఫ్ఐ జిల్లా నాయకులు జక్కంపూడి కృష్ణ ,కూరపాటి శ్రీను రావులపాటి నాగరాజు, భూక్య ఉపేందర్ నాయక్, ఆర్ ప్రకాష్ ,పుల్లారావు,సాయి రాజేష్, రమణ, జేమ్స్, తదితరులు పాల్గొన్నారు..

## అమ్మ పాలెంలో ఇఫ్తార్ విందులో పాల్గొన్న తుంబూరు దయాకర్ రెడ్డి



కొణిజర్ల మార్చి 29 ప్రజాజ్యోతి : కొణిజర్ల మండలం అమ్మపాలెం గ్రామంలో నిర్వహించిన శుక్రవారం నిర్వహించిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్ పాల్గొన్నారు. ముస్లిం మైనారిటీ పెద్దలతో కలిసి ప్రత్యేక ప్రార్దనలు చేశారు. ఈ కార్యక్రమంలో వైరా నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ కోసూరి శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు రాంపుడి రోశయ్య, పొట్లపల్లి శేషగిరిరావు, రాయల పుల్లయ్య, షేక్ గాలిబ్ పాషా, గుండ్ల కోటేశ్వరరావు, షేక్ రంజాన్, కొనకంచి మోషే,పొట్లపల్లి హుస్సేన్, షేక్ పాషా, సలీమ్, మౌలానా, మత పెద్దలు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతమ్మ తల్లి మొక్కు చెల్లించుకున్న పొంగులేటి అభిమాని



ఖమ్మం రూరల్ మార్చి 29 ప్రజాజ్యోతి. గత అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి గెలుపుని కోరుతూ గుదిమళ్ల గ్రామానికి చెందిన రానేరు మురళి అనే అభిమాని తిరుపతమ్మ తల్లి, గోపయ్య స్వామికి ప్రభలు ఏర్పాటు చేస్తానని మొక్కుకున్నాడు. ఈ సందర్భంగా ఆ మొక్కును శుక్రవారం తీర్చుకున్నాడు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి పాల్గొన్నారు. ప్రజల ఆశీస్సులు, దీవెనలతోనే పొంగులేటి ఎమ్మెల్యే గా గెలిచి మంత్రి అయ్యారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అజ్మీర అశోక్ నాయక్, కొప్పుల చంద్రశేఖర్ , రానేరు యాదగిరి, సూదగాని ఉపేందర్, గునిగంటి రమేష్, కర్లపుడి భద్రకాళి, సైదులు, తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, పేరం భరత్, యాదగిరి, శ్రీనాథ్, వేముల రవి తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం బిజెపి నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన పొంగులేటి సుధాకర్ రెడ్డి

ఖమ్మం మార్చ్ 29 ప్రజాజ్యోతి



ఖమ్మం మున్సిపాలిటీ,14వ డివిజన్ శ్రీ సత్య సాయి నగర్ లో ఖమ్మం నూతన పార్లమెంటరీ మరియు ఎన్నికల కార్యాలయాన్ని మాజీ ఎమ్మెల్సీ తమిళనాడు రాష్ట్రాల సహ ఇంచార్జ్ శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి తో కలిసి ప్రారంభించిన ఖమ్మం పార్లమెంట్ భారతీయ జనత పార్టీ అభ్యర్థి శ్రీ తాండ్ర వినోద్ రావు.ఈ కార్యక్రమం లో ఖమ్మం జిల్లా అధ్యక్షుడు గల్ల సత్యనారాయణ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రంగా కిరణ్, దొంగల సత్యనారాయణ, దుద్దుకూరి, వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షురాలు మంద సరస్వతి,గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి దొడ్డ అరుణ,నున్న రవి, చావా కిరణ్, రీజన్ ఏలూరు నాగేశ్వరరావు, విజయరాజు ,సుదర్శన్ గౌడ్, శ్యామ్ రాథోడ్, నున్న రవి, దార్ల శంకర్, అల్లిక అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసమే టిడిపి ఉద్భవించింది

**టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం**



మధిర మార్చి 29 ప్రజాజ్యోతి

హరిజన, గిరిజన, బడుగు, బలహీన,వెనుకబడిన వర్గాల పేదరికాన్ని పారదోలి, వారి సంక్షేమమే ధ్యేయంగా నందమూరి తారక రామారావు 1982 మార్చి 29వ తేదీన తెలుగుదేశం పార్టీని స్థాపించారని తెలంగాణ టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఖమ్మం పార్లమెంటరీ టీడీపీ కమిటీ అధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం ఉద్ఘాటించారు. తెలుగుదేశం పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవ వేడుక, మధిర పట్టణ టీడీపీ అధ్యక్షుడు, ఖమ్మం పార్లమెంటరీ టీడీపీ కమిటీ ఉపాధ్యక్షుడు మల్లాది హనుమంతరావు అధ్యక్షతన శుక్రవారం మధిర నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ రామనాథం మాట్లాడుతూ బ్రిటిష్ కాలంనాటి ఫ్యూడల్ వ్యవస్థకు చిహ్నంగా మారిన పటేల్ పట్వారీ వ్యవస్థ సమూలంగా రద్దు, (కూడు, గుడ్డ, నీడ ) రెండు రూపాయలకే కిలో బియ్యం, జనతా వస్త్రాలు, పేదలకు పక్కా గృహాలు వంటి పథకాలు అమలు జరిపి ప్రజల గుండెల్లో నందమూరి తారక రామారావు చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు. పార్టీ పెట్టి 42 సంవత్సరాలైనా, దృఢ సంకల్పంతో పనిచేస్తున్న కార్యకర్తల బలంతో పార్టీ మరింతగా పురోభివృద్ధి చెందుతున్నదని, ఎన్ని ఒడిదుడుకులు వచ్చిన పార్టీని వీడకుండా కృషి చేస్తున్న కార్యకర్తలకు పాదాభివందనం చేస్తున్నానని తెలిపారు. టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చేకూరి శేఖర్ బాబు మాట్లాడుతూ టిడిపిని ఈరాష్ట్రంలో నామరూపాలు లేకుండా చేస్తానని ప్రగల్భాలు పలికిన వారికి యిప్పుడు వాళ్ల అడ్రస్ గల్లంతు అయ్యే పరిస్థితులు దాపురించాయని, టిడిపి ప్రభంజనాన్ని ఏశక్తి ఆపలేదని పేర్కొన్నారు. సమాజమే దేవాలయం – ప్రజలే దేవుళ్ళు గా భావించి నందమూరి తారక రామారావు ప్రజల శ్రేయస్సు కోసం పాటుపడిన మహనీయుడని కొనియాడారు. ఐటీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేమూరి సునీల్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ఆంధ్రాలో చంద్రబాబు నాయకత్వంలో టిడిపి కూటమి అధికారంలోకి వచ్చి తీరుతుందని తెలిపారు. మండల పార్టీ అధ్యక్షులు మల్లాది హనుమంతరావు, మార్నీడి పుల్లారావు, టిడిపి రాష్ట్ర మహిళా కార్యదర్శి మేడేపల్లి రాణి తదితరులు మాట్లాడుతూ గతంలో తెలుగుదేశం పార్టీ సాధించిన విజయాలను ఆదర్శంగా తీసుకొని భవిష్యత్తులో పార్టీ పునర్ వైభవానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని సీనియర్ టీడీపీ నాయకులు గద్దల ప్రకాశరావు, గట్టిగుండె జయరాజు, జంగాల గురువులు, పోతినేని వరమ్మ, పాశం రామనాథం, చుట్టు వెంకటేశ్వర్లు, కోనేరు రాణి, రావూరి రంగయ్య, యడవల్లి నాగభూషణం, చిటూరు ముసలి, చిరపంగి ఆశీర్వాదం,చెన్నం స్వామి, నాగులంచ శ్రీనివాసరావు, వాసిరెడ్డి ఈశ్వర్, వెంకటస్వామి, మేడేపల్లి రాణి, గండేపల్లి నరసింహారావు, వినుకొండ కృష్ణమూర్తి, మన్నేపల్లి రత్నకుమారి, కొత్తమాసు రామారావు, మైనేడి జగన్మోహనరావు, షేక్ ఖలీమ్, బి .రాయప్పలను డాక్టర్ వాసిరెడ్డి రామనాథం శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మధిర పట్టణ మున్సిపాలిటీ కౌన్సిలర్ వంకాయలపాటి వెంకట నాగేశ్వరరావు, టీడీపీ నాయకులు మేడా వెంకటేశ్వరావు, తెలుగుయువత రాష్ట్ర ప్రచార కార్యదర్శి యలమంచిలి శివ, వాసిరెడ్డి ఉపేంద్ర, దేవభక్తుని వెంకట్, వేల్పుల కొండ,బోనాల ప్రసాద్, గద్దం మల్లిఖార్జునరావు, చెరుకూరి నాగేశ్వరరావు, వీరవల్లి కోటేశ్వరరావు, గట్టిగుండె భరత్ తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రంగస్థలం నటుడు మూవీ, టీవీ ఆర్టిస్ట్ దూడిపాల వీరభద్రం మృతి

**- దేహాన్ని ఖమ్మం మమత మెడికల్ కాలేజీకి దానం**

**- వీరభద్రం మృతి టి ఎమ్ టి డి ఏ యు యూనియన్ కి తీరని లోటు - వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రాథోడ్**



మధిర మార్చి 29 ప్రజాజ్యోతి

రంగస్థలం నటుడు, ఎన్నో సినిమాలలో మరెన్నో టీవీ సీరియల్ లో అద్భుతంగా నటించినటువంటి వ్యక్తి ప్రముఖ నటుడు దూడిపాల వీరభద్రం అనారోగ్యంతో కన్నుమూశారు అందరిలో మంచి గుర్తింపు సాధించుకున్న ఆయన మృతి తెలంగాణ మూవీ టీవీ డిజిటల్ ఆర్టిస్ట్ యూనియన్ కు తీరనిలోటని ఆ యూనియన్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రాథోడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధిర ప్రాంతానికి చెందిన వ్యక్తి కొన్ని వందల స్టేజీలపై అద్భుతమైన నాటకాలను ప్రదర్శిస్తూ అదే క్రమంలో ఆర్టీసీలో ఉద్యోగిగా విధులు నిర్వహిస్తూ కళారంగంపై మక్కువతో సినీ ఇండస్ట్రీలో ఆర్టిస్ట్ గా ఎదగాలని తపనతో హైదరాబాదు తరలి వచ్చారని అక్కడ ఎన్నో సినిమాలలో మరెన్నో టీవీ సీరియల్ లో నటిస్తూ ఎంతోమందికి వేషాలు ఇప్పించుకుంటూ సహాయ సహకారాలు అందించేవాడని, అదే కాక తెలంగాణ మూవీ టీవీ డిజిటల్ ఆర్టిస్ట్ యూనియన్ ఫౌండర్ నెంబర్ గా ఉంటూ యూనియన్ అభివృద్ధికి ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారని అన్నారు. మా అసోసియేషన్ లో కూడా నెంబర్ షిప్ కలిగినటువంటి వ్యక్తి వీరభద్రమని మరి ఏ క్యారెక్టర్ నైనా అలవోకగా నటిస్తూ సినీ ఇండస్ట్రీలో మంచి గుర్తింపు కు వచ్చే సమయంలో అనారోగ్యానికి గురై మృతి చెందడం చాలా బాధాకరమని తన విచారం వ్యక్తం చేశారు సమాజంలో ఎన్నో సేవలు చేసుకుంటూ గత ఐదు సంవత్సరాల క్రితం తన మరణ అనంతరం తన దేహాన్ని మమత మెడికల్ కాలేజీకి దానం చేయటం నిజంగా ఆయన వ్యక్తిత్వం ఏమిటో నిరూపించారని రాథోడ్ తెలిపారు తెలంగాణ మూవీ టీవీ డిజిటల్ ఆర్టిస్ట్ యూనియన్ లో 1300 మంది సభ్యులు ఉన్నారని మరి ప్రతి ఒక్కరికి పరిచయం ఉన్న వ్యక్తి వీరభద్రమని అలాంటి వ్యక్తికి ఇలా కానరాని లోకాలకు వెళ్లిపోవడంతో యూనియన్ పెద్దలు ఆర్టిస్టులు వారి సానుభూతిని కుటుంబ సభ్యులకు తెలియజేశారని అన్నారు. వీరభద్రం మృతికి కి ఫోన్ ద్వారా నివాళులు అర్పించిన వారిలో తెలంగాణ మూవీ టీవీ డిజిటల్ ఆర్టిస్ట్ యూనియన్ గౌరవ అధ్యక్షులు 30 ఇయర్స్ ఇండస్ట్రీ పృథ్వీరాజ్, యూనియన్ ఆల్ కమిటీ చైర్మన్ నందూరి రాము, యూనియన్ ప్రెసిడెంట్ రాజశేఖర్, వైస్ ప్రెసిడెంట్ పద్మ రేఖ, జనరల్ సెక్రెటరీ నూకరాజు, కోశాధికారి ఎస్సారెస్ ప్రసాద్, జాయింట్ సెక్రెటరీ లు రామ్మోహన్, రజిని శ్రీకళ, ఆర్గనైజింగ్ సెక్రెటరీ కేపీ రెడ్డి , పి ఆర్ ఓ గోంగూర శ్రీనివాసరావు మరియు ఎగ్జిక్యూటివ్ నెంబర్స్, యూనియన్ లో ఉన్న సీనియర్ ఆర్టిస్టులు సభ్యులు వందల సంఖ్యలో వీరభద్రం మృతికి వారి కుటుంబ సభ్యులకు ఫోన్ ద్వారా ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# ఖమ్మం కేంద్రంగా ఆసుపత్రుల నయాదందా

- విచ్చల విడిగా ఆస్పత్రుల నిర్వహణ - పుట్టగొడుగుల్లా ఫెర్టిలిటీ సెంటర్లు
- ఒక చరిత్ర కలిగి న ఐఎంఏ కు మచ్చ తెచ్చేలా కొందరి చర్యలు - నకిలీ వైద్యులతో రోగులను దోచుకుంటున్న వైనం
- డీఎంహెచ్ఓ తనిఖీలో వెల్లడైన నిజాలు - పలు ఆస్పత్రులు సీజ్ చేసిన డీఎంహెచ్ఓ - అక్రమాలను సహించం..డీఎంహెచ్ఓ



ఖమ్మం ప్రతినిధి మార్చి 29 ప్రజాజ్యోతి

మన గుండెల మీద స్టెత్ పెట్టినప్పుడు..మందుల చీటీ రాసినపుడు..సూది మందు వేసినపుడు..చెయ్యెత్తి ఎక్స్‌రే ఫిల్మ్‌ను చూసినపుడు..ఆపరేషన్ బల్లమీద మరేం పర్వాలేదని రోగికి ధైర్యం చెప్పినప్పుడు.. డిశ్చార్జీ సమయంలో ఇక నుండి జాగ్రత్తగా ఉండండి.. అని భుజంపై చెయ్యేసి చెప్పినప్పుడు..మన కండ్ల ముందు వైద్యుని రూపంలో ఉన్న ఒక దేవుడినే చూస్తాం.. అందుకే వైద్యో నారాయణోహరి: అంటారు.. మరి అలాంటి దేవుళ్లే కొందరు కాసులకు కక్కుర్తి పడి గర్భస్త శిశువులను చిదిమేస్తే.. వైద్య వృత్తికి సంబంధం లేని వ్యక్తులు వైద్యులుగా చెలామణి అవుతూ.. ఉద్యమాల గుమ్మం ఖమ్మం నగరం నడిబొడ్డున తమ వికృత రూపం ప్రదర్శిస్తూ ధనార్జనే ధ్యేయంగా ఇబ్బడి ముబ్బడిగా అస్పత్రులు నెలకొల్పి ఏమాత్రం అనుమతుల్లేకుండా. నకిలీ వైద్యులతో ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడితే.. మరీ ముందడుగేసి గర్భస్త శిశులను పరీక్షించి, ఆడ మగా అంటూ చెప్పకూడని విషయాలు బయటికి చెపుతూ ప్రభుత్వ నిబంధనలు, గౌరవ న్యాయస్థానం ఆదేశాలు గాలికొదిలేస్తే.. అంతెందుకు.. గడువు ముగిసిన మందులు అంటగడుతూ ప్రజల ప్రాణాలతో ఆడుకుంటుంటే వారిని ఏమనాలి..? అందుకే ఖమ్మం నడిబొడ్డున యదేచ్ఛగా జరుగుతున్న ఈ వికృత చర్యలపై జిల్లా వైద్య ఆరోగ్య శాఖకు అనేక ఫిర్యాదులు అందాయి. పక్కా సమాచారంతో డీఎంహెచ్ఓ డా.మాలతి తన సిబ్బందితో కలిసి వెళ్లి గర్భ విచ్ఛిత్తికి పాల్పడుతున్న ఆస్పత్రిపై దాడి చేసి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుని సీజ్ చేశారు. అదే హాస్పిటల్ పక్కన పాజిటివ్ హోమియోపతి పేరుతో ఎలాంటి ధృవీకరణ పత్రాలు లేకుండా నిర్వహిస్తున్న హాస్పిటల్‌పై వచ్చిన ఫిర్యాదులపై మందులు తనిఖీ చేసి సీజ్ చేశారు.

**పేరుకు మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ చేసేవి అబార్షన్లు..**

పలువురి ఫిర్యాదులతో తనిఖీకి వెళ్లిన డీఎంహెచ్ఓ డా.మాలతికి హైదరాబాద్ లాంటి నగరాల్లో ఉన్నట్టుగా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌గా పెద్ద బోర్డు ఏర్పాటు చేసి అందులో యదేచ్ఛగా అబార్షన్లు చేస్తున్నట్టు గుర్తించారు. అందునా సరైన వైద్యులు లేకపోవడం మరింత ఆశ్చర్యాన్ని కలిగించింది. దీంతో వెంటనే స్పందించిన డా.మాలతి సదరు హాస్పిటల్‌ను సీజ్ చేసి తాళం వేయించారు. ఇలా ఖమ్మం గుమ్మంలో నానాటికీ పెరుగుతున్న ప్రయివేటు వైద్య రంగాన్ని కొందరు కేటుగాళ్లు డబ్బు సంపాదనే ధ్యేయంగా ఖమ్మం నగరానికి మాయని మచ్చ తెస్తున్నారు.

**ప్రయివేటు వైద్యరంగానికి మచ్చ తెస్తున్న కేటుగాళ్లు..**

విద్య, వైద్య రంగాల్లో జంట నగరాలకు దీటుగా ఖమ్మం జిల్లా కేంద్రం నానాటికీ విస్తరిస్తోంది. ఈ క్రమంలోనే వైద్య రంగంలోనూ అనేక రకాల ఆస్పత్రులు ఖమ్మం కేంద్రంగా నాణ్యమైన వైద్యం అందిస్తూ ప్రభుత్వ మన్ననలు అందుకుంటూ ప్రజలకు మెరుగైన వైద్యం అందిస్తున్నాయి. అందుకు గాను ప్రయివేటు వైద్య రంగానికి ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య బాధ్యతగా వ్యవహరిస్తూ ఒక మంచి వాతావరణాన్ని కలిగిస్తున్నాయి. కానీ కొందరు ధనార్జనే ధ్యేయంగా ఐఎంఏకు ఏమాత్రం సమాచారం లేకుండా, పుట్టగొడుగుల్లా పుట్టి ప్రజల జీవితాలతో చెలగాటం అడుతున్నాయి. ఈ కోవలోకి వచ్చినవే ఇప్పుడు మనం చర్చించుకున్న ఉదంతాలు. కోవిడ్ మొదటి దశ, రెండో దశలో జిల్లాలో అనేక మంది కోవిడ్ బారిన పడి ప్రాణాలు కోల్పోతున్న వేళ ఖమ్మం జిల్లా ఐఎంఏ బాధ్యతగా వ్యవహరించింది. మానవత్వంతో ప్రయివేటు వైద్యులు తమ ప్రాణాలను సైతం లెక్క చెయ్యకుండా కోవిడ్ సమయంలో వైద్య సేవలు అందించారు. జిల్లా ప్రజల ప్రాణాలు కాపాడేందుకు గాను టెలిమెడిసిన్‌ను నిర్వహించి రాష్ట్రంలోనే సాక్షాత్తూ ముఖ్యమంత్రి, పలువురు మంత్రుల చేత ప్రశంసలు అందుకుంది. ఇలాంటి ఐఎంఏకు మచ్చ తెచ్చేలా కొందరు గుర్తింపులేని హాస్పటల్ యాజమాన్యాలు వ్యవహరిస్తున్న తీరు ప్రజల్లో చులకన భావం కలిగిస్తున్నాయి.




**పుట్టగొడుగుల్లా ఫెర్టిలిటీ సెంటర్లు...**

ఇక సంతానం లేని దంపతుల కలలు సాకారం చేస్తామని పెద్దపెద్ద హోర్డింగులతో ఖమ్మం నగరం అంతటా కలర్ ఫుల్ ప్రకటనలు గుప్పిస్తూ సంతానం కోసం కోటి ఆశలతో వచ్చే దంపతులను నిలువు దోపిడీ చేస్తున్నట్టు ఏకంగా రాష్ట్ర స్థాయి వైద్యారోగ్య శాఖ అధికారులకు, కమిషనర్‌కు పలు ఫిర్యాదులు వెల్లువెత్తాయి. దీంతో ఇటీవల ఖమ్మంలో హైదరాబాద్ బృందం మెరుపు దాడులు చేసిన విషయం తెలిసిందే. ఈ దాడుల్లో ఖమ్మంలో ఫెర్టిలిటీ సెంటర్ల పేరుతో జరుగుతున్న దారుణాలు గుర్తించి అవాక్కయ్యారు. పక్కాగా అనుమతులు ఉన్నది కేవలం ఆరు లోపే ఉంటే అనధికారికంగా 15 ఆస్పత్రుల వరకూ ఉండటం విశేషం. వీరంతా పూర్తిస్థాయి అనుమతుల్లేకుండా.. ఇటీవలే పర్మిషన్ కోసం దరఖాస్తు చేసుకున్నాం..డీడీలు తీశాం..అతిత్వరలోనే అనుమతి వస్తుందన్న సాకుతో పక్కాగా సంతానం లేని దంపతులతో బిజినెస్ చేస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అధికారుల కండ్ల ముందే సంతాన సాఫల్య కేంద్రం పేరుతో వెలిసిన భారీ హోర్డింగులను పట్టించుకోని అధికారులు తీరా హైదరాబాద్ నుండి ప్రత్యేక బృందం తనిఖీకి రావడంతో అప్పటికప్పుడు పర్యవేక్షించి తూతూ మంత్రంగా ఫెర్టిలిటీ పేరుతో నిర్వహిస్తున్న రెండు ఫెర్టిలిటీ సెంటర్లకు అనుమతులు సరిగా లేవని సీజ్ చేశారు. కానీ వీటికన్నా లక్షల రూపాయల వ్యాపారం చేసే ఫెర్టిలిటీ సెంటర్లు ఇంకా పదిహేను వరకూ ఉన్నాయని అధికారులు గుర్తించకపోవడం బాధాకరమని చర్చ జరుగుతోంది. చాలా మంది అసలు వైద్యులే లేకుండా కేవలం గైనకాలజిస్టులతోనే దర్జాగా సంతాన సాఫల్య కేంద్రం అని బోర్డులు పెట్టి సంతానం లేని దంపతులే టార్గెట్‌గా వారి పీఆర్ఓలను గ్రామాల్లోకి పంపి మూడు పువ్వులు, ఆరు కాయలుగా వైద్యాన్ని వ్యాపార మయం చేస్తున్నారన్న టాక్ వినిపిస్తోంది. అందుకే ఖమ్మం నగరంలో విచ్చల విడిగా సంతాన సాఫల్య కేంద్రంగా పేరు చెప్పుకుని కాసులు పిండుకుంటున్న ఆస్పత్రులపై తనిఖీలు చేస్తే అసలు విషయాలు వెలుగులోకి వస్తాయని ప్రజలు అంటున్నారు.

**అక్రమాలకు పాల్పడిన ఆస్పత్రులను వదలం....**

**ఖమ్మం డా. మాలతి, డీఎంహెచ్ఓ, ఖమ్మం.**

ఖమ్మం నగరంలో గతం కన్నా భిన్నంగా పలు ఆస్పత్రులు అనుమతుల్లేకుండా, సరైన పత్రాలు లేకుండా, కొన్ని ధృవీకరణ పత్రాల్లేకుండా అస్పత్రులు నిర్వహిస్తున్నట్టు రుజువైంది. ఒకటి రెండు చోట్ల అబార్షన్లకు పాల్పడుతున్నట్టు మా దృష్టికి వచ్చింది. వెంటనే స్పందించి వాటిపై చర్యలు తీసుకుంటున్నాం. ఇటీవల ఫెర్టిలిటీ సెంటర్లపై కూడా తనిఖీలు జరిగాయి. ఇప్పుడు మరికొన్ని ఆరోపణలు వస్తున్న ఆస్పత్రులపై కూడా నిఘా ఉంచాం.. అక్రమాలకు పాల్పడే ఆస్పత్రులను వదిలిపెట్టం.. చట్ట ప్రకారం చర్యలు తప్పవు. ఇక నుండి నిత్యం ఇలాంటి హాస్పిటల్లపై నిఘా పెంచుతాం. అవసరమైతే లైసెన్సులు రద్దు చేస్తాం.

# ఖమ్మంలో బిజెపి సైలెంట్ వేవ్

**- బిజెపి నేత సుధాకర్ రెడ్డి**

**- ఖమ్మం విజేత తాండ్ర వినోద్ రావు - బిజెపి నేత పొంగులేటి సుధాకర్ రెడ్డి**

ఖమ్మం ప్రతినిధి మార్చి 29 ప్రజాజ్యోతి



ఖమ్మం లో మరియు కేంద్రం లో మరోసారి మోదీ ఆధ్వర్యంలో బిజెపి ప్రభుత్వం రావడం ఖాయమని తమిళనాడు కర్ణాటక సహ ఇన్చార్జి పొంగులేటి సుధాకర్ రెడ్డి, ఖమ్మం పార్లమెంటు అభ్యర్థి తాండ్ర వినోద రావు అన్నారు. శుక్రవారం ఖమ్మం బీజేపీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం ప్రజలకు ఎంతమంచి చేయాలన్నా, ఆ మంచిని ప్రజల వరకు తీసుకుని వెళ్ళాలి అంటే మీడియా సహకారం చాలా అవసరం అన్నారు. బిజెపి అభ్యర్థి తాండ్ర వినోద రావు మాట్లాడుతూ. ..ఖమ్మంలో నిన్నటి నుండి ప్రచారం ప్రారంభించాంఅని, ఎక్కడికి వెళ్ళినా ప్రజల నుండి మంచి ఆదరణ లభిస్తుందని అన్నారు. ఈ ఎన్నికల్లో బీజేపీ కి సుమారు 420 పై గా సీట్లు ఖాయమన్నారు. అందులో ఖమ్మం సీటు కూడా ఉంటుందన్నారు.జిల్లాలో పెద్ద ఎత్తున చేరికలు జరుగుతున్నాయన్నారు, ఎక్కడికి వెళ్ళినా నరేంద్ర మోడీ నాయకత్వం పట్ల ఆకర్షితులై బీజేపీలో చేరడానికి నాయకులు ప్రజలు స్వచ్ఛందంగా వస్తున్నారన్నారు. జిల్లాలో రేపు ఎల్లుండి పెద్ద ఎత్తున చేరికలు ఉంటాయన్నారు.నరేంద్ర మోడీనీ మూడవసారి ప్రధానిగా చూసేందుకు ప్రజలు స్వచ్ఛందంగా బిజెపి పార్టీ తరపున ప్రచారం చేస్తున్నారన్నారు. ఈ నంబర్ 9505439505 కు మేసేజ్ చేస్తే వారిని నరేంద్ర మోడీ సైన్యంలో కలుపుకుంటా మన్నారు.ఖమ్మం బీజేపీ అభ్యర్థిగా వినోద్ రావుకు రాష్ట్ర, కేంద్ర నాయకులు ఆశీర్వాదంతో సీటు పొందిన ఖమ్మం బిజెపి అభ్యర్థి తాండ్ర వినోద రావుకు పొంగులేటి సుధాకర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.ఒక సైలెంట్ వేవ్ ఖమ్మం పార్లమెంట్ పరిధిలో బీజేపీ కి నడుస్తుంది అని.వినోద్ రావు తక్కువ మాట్లాడి, ఎక్కువ పని చేసే వ్యక్తి అని, దేశ హితంగా, సమాజ హితంగా పని చేసే వ్యక్తి వినోద్ రావు అని, దేశం, ధర్మం కోసం పని చేసే పార్టీ బీజేపీ పార్టీ అని, విదేశాల్లో కూడా భారత దేశ కీతిని ప్రభలేలా చేసిన గొప్ప వ్యక్తి నరేంద్ర మోడీ అని, యావత్ భారత దేశంలోనీ ప్రతి ఇంటికి చేరిన వ్యక్తి నరేంద్ర మోడీ అని సుధాకర్ రెడ్డి అన్నారు.అచ్చంగా బీజేపీ పార్టీ 370 సీట్లలో, ఎన్డీఏ తో కలిపి 400 పైగా స్థానాలతో మూడవసారి అధికారంలోకి బీజేపీ రావడం ఖాయం మన్నారు. విపక్ష పార్టీలు ఇండియా కూటమి వారు స్కాం లు చేస్తూ జైల్ లకు వెళ్తున్నారు కానీ,రైతులకు, మహిళలకు ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టిన ఏకైక ప్రభుత్వం బీజేపీ నే అన్నారు. తమిళనాడు లో 3 ఏళ్ల క్రితం గో బాక్ మోడీ అన్నవాళ్లు ఇప్పుడు వాంగ (రండి) మోడీ అని స్వాగతం పలుకుతున్నారన్నారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే రాజ్యసభ వేదికగా బీజేపీ కి 400 సీట్లు వస్తాయని బహిరంగంగానే చెప్పారన్నారు.రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ స్టార్ క్యాంపెనేయిర్ గా పని చేస్తున్నారని.కాంగ్రెస్ ప్రకటించిన 6 గ్యారెంటీలు ఎప్పుడు అమలు చేస్తారని, ఇప్పటికే వారు చెప్పిన గడువు తీరిపోయిందని, వారిలాగా మాటలు చెప్పే పార్టీ బిజెపి పార్టీ కాదని అదే మోడీ గ్యారెంటీలు అయితే నిజమైన గ్యారంటీలు అన్నారు.అధికారంలో ఉన్నా, లేకపోయినా తెలంగాణ కు 7 లక్షల కోట్ల నిధులు మంజూరు చేసిన ఘనత బిజెపి పార్టీ అన్నారు. 5 వ ఎకానమీ గా ఉన్న భారత దేశం 3 వ ఎకానమీ గా ఎదగాలంటే బిజెపిని మూడవసారి అధికారంలోకి తీసుకురావాలన్నారు. నరేంద్ర మోడీకి ఖమ్మం సీటు బహుమతిగా ఇవ్వాలన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఇప్పటికే ఎన్నో సేవలు చేసిన మరియు ఇంకా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేయాలి అనుకునే వ్యక్తి తాండ్ర వినోద్ రావును గెలిపించి మరింత సేవ చేసేందుకు అవకాశం ఇవ్వాలన్నారు. బీఆర్ఎస్ కు ఓట్ వేసిన వృథానే, కాంగ్రెస్ కు ఓట్ వేసినా వృథానే అని, ఆ రెండు పార్టీలు మునిగిపోయే నావలే నని, బీజేపీకి ఓట్ వేసి ధర్మాన్ని దేశాన్ని గెలిపించాలన్నారు. టీడీపీ, జనసేన పార్టీలు ఎన్డీఏ లో చేరి ఆంధ్రాలో కలిసి పని పనిచేస్తున్నాయి, తెలంగాణలో కూడా కలిసి పని చేసి బీజేపీ ఎంపీ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించుకోవాలి అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు గల్ల సత్యనారాయణ, రంగా కిరణ్, దొంగల సత్యనారాయణ, దుద్దుకూరి, వెంకటేశ్వర్లు, నున్న రవి, చావా కిరణ్, రీజన్ ఏలూరు నాగేశ్వరరావు, విజయరాజు ,సుదర్శన్ గౌడ్, శ్యామ్ రాథోడ్, నున్న రవి, దార్ల శంకర్, అల్లిక అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.